

స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు ఇక చెక్
డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా? ›8

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 27.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 152 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

బుధవారం, సూర్యోదయం: 6-28, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి పూర్తి. నక్షత్రం: చిత్త పూర్తి. వర్జ్యం: పగలు 1-35 నుంచి పగలు 3-24 వరకు. రాహుకాలం: పగలు 12-03 నుంచి పగలు 1-27 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-41 నుంచి పగలు 12-26 వరకు. అమృతకాలం: రాత్రి 12-23 నుంచి రాత్రి 2-11 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# అబద్ధాల సీఎం..



కేసీఆర్ రెడ్‌సిగ్నల్.. రేవంత్ రెడ్‌కార్పెట్

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కేటాయించిన జాతీయ రహదారుల పనులను రేవంత్‌రెడ్డి మాకు అంటగట్టిండు. 750 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్‌కు సంబంధించి కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టును కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అదానీ కంపెనీకి ఇచ్చిందని మరో అబద్ధపు ముచ్చట చెప్పిండు. కేంద్ర విద్యుత్తు మంత్రిత్వశాఖ ఒప్పందాలు కూడా తెలియకుండా ఇంత తెలివి తక్కువగా మాట్లాడితే ఏమనుకోవాలి? రక్షణశాఖ పెట్టుబడులను కూడా బీఆర్‌ఎస్‌కు అట్టగట్టడం మూడో అబద్ధం. రక్షణశాఖ మా చేతిలో ఉంటుందా? మరి రాజ్‌నాథ్‌సింగ్ ఏం చేస్తున్నట్టు?
-కేటీఆర్

# అదానీకి దాసోహం

- రాహుల్‌గాంధీ తిట్లతో రేవంత్‌రెడ్డిలో ఫ్రస్ట్రేషన్
- అందుకే మాపై అడ్డగోలుగా అబద్ధపు మాటలు
- కేంద్రం నిర్వాకాలను చూపించి మాపై నిందలా?
- ముఖ్యమంత్రి అసత్యాలను మీడియా ప్రశ్నించాలి
- అదానీతో కటీఫ్ అన్నట్టు సీఎం కటింగ్ ఇస్తుండు
- చందానే కాదు, ఒప్పందాలూ రద్దు చేసుకోవాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిన్నటి ప్రెస్‌మీట్ అంతా ఫ్రస్టేషన్, నిరాశ, నిస్పృహతో కనిపించిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాహుల్‌గాంధీతో తిట్లు పడ్డ తర్వాత వెనక్కి తగ్గాల్సి వస్తుందన్న బాధతో తమను ఇష్టమొచ్చినట్టు తిట్టారని మండిపడ్డారు. అదానీతో కటీఫ్ అన్నట్టుగా రేవంత్ కటింగ్ ఇచ్చారని దెప్పిపొడిచారు. రేవంత్‌రెడ్డికి ఆయన అనుకున్న సీఎం పదవి వచ్చిందని, కావాల్సినంత దోపిడీ జరుగుతున్నదని, ఇంకా ఎందుకు తమను తిడుతున్నారో అర్థం కావడం లేదని సందేహం వెలిబుచ్చారు. అంతర్జాతీయ వివాదం 100 కోట్ల విరాళం గురించి కాదని, అదానీ అక్రమాల గురించి అని గుర్తుచేశారు. అదానీతో అన్ని ఒప్పందాలను ›2వ పేజీలో



## 'అజ్ఞానులు చెరపలేని ఆనవాలు.. కేసీఆర్'

29న దీక్షాదివస్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు బీఆర్‌ఎస్ ఏర్పాట్లు చేస్తున్నది. మంగళవారం పలు జిల్లాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించింది. సిరిసిల్లలో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ మహావృక్షమని.. అజ్ఞానులు చెరపలేని ఆనవాళ్లు ఆయనవి అని చెప్పారు. దీక్షాదివస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

• మర్లవడ్డ దిలావర్‌పూర్



# ఇథనాల్ మంటలు

## పరిశ్రమ వద్దని ఎన్‌హెచ్-61పై అర్ధరాత్రి దాకా ఆందోళన.. ఆర్డీవో వాహనానికి నిప్పు



జాతీయ రహదారిపై ఆందోళనకు దిగి, నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి వాహనాన్ని ధ్వంసం చేసి నిప్పంటిస్తున్న దిలావర్‌పూర్ గ్రామస్థులు

- నచ్చజెప్పేందుకు వచ్చిన ఆర్డీవోను ఘెరావ్ చేసిన మహిళలు
- తిరిగి వెళ్తుండగా కారులోనే ఆరు గంటల పాటు నిర్బంధం
- కలెక్టర్ వచ్చి లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని గ్రామస్థుల పట్టు
- భారీ బలగాలతో వచ్చి ఆర్డీవోను తీసుకెళ్లిన పోలీసులు
- అధికారి వాహనాన్ని ధ్వంసం చేసి, నిప్పపెట్టిన రైతులు
- ఎముకలు కొరికే చలిలో అర్ధరాత్రి రోడ్డుపైనే కుటుంబాలు
- లగచర్ల ఘటనను తలపించిన దిలావర్‌పూర్ తిరుగుబాటు

దిలావర్‌పూర్ నవంబర్ 26 : దిలావర్‌పూర్ మరో లగచర్లను తలపించింది. ఎనిమిది నెలలుగా ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా నిర్మల్ జిల్లాలో రైతులు చేస్తున్న ఆందోళన ఉధృతమైంది. కడుపు మండిన అన్నదాతల నినాదాలతో మంగళవారం దిలావర్‌పూర్ జాతీయ రహదారి దద్దరిల్లింది. దాదాపు నాలుగు గ్రామాలకు చెందిన నాలుగు వేల మంది రైతులు, యువకులు, మహిళలు కుటుంబాలతో సహా రోడ్డుపైనే బైఠాయించడంతో కిలోమీటర్ల మేర వాహనాలు స్తంభించిపోయాయి. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు రోడ్డుపైనే వంటావార్పు చేసి సామూహిక భోజనాలు చేసి బాధితులు నిరసన తెలిపారు. నచ్చజెప్పేందుకు వచ్చిన నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణిని ›11వ పేజీలో

# మళ్లీ ఫుడ్‌పాయిజన్

## మాగనూరు స్కూల్లో వారంలో మూడో ఘటన.. 40 మందికి అస్వస్థత



మక్తల్ దవాఖానలో చికిత్స పొందుతున్న మాగనూరు పాఠశాల విద్యార్థినులు

- సీఎం సొంత జిల్లాలో వరుస ఘటనలు
- మళ్లీ వికటించిన మధ్యాహ్న భోజనం
- వాంతులు, కడుపునొప్పితో విలవిల
- 28మంది మక్తల్ దవాఖానకు తరలింపు
- ఇద్దరు విద్యార్థుల పరిస్థితి తీవ్ర విషమం
- అధికారులు పర్యవేక్షించినా ఇదీ దుస్థితి

మహబూబ్‌నగర్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటమాడుతున్నది. మధ్యాహ్న భోజనం వికటించి ఇటీవల 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమించడంతో మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు. ఈ ఘటనను మరువకముందే మంగళవారం నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న గంట తర్వాత 40మంది వాంతులు, విరేచనాలతో తరగతి గదుల్లోనే కుప్పకూలారు. కడుపునొప్పితో ›10వ పేజీలో

## చట్నీలో బొద్దింకలు!

మహబూబ్‌నగర్ మహిళా కాలేజీ హాస్టల్లో ఘటన.. ఆహారం పారబోత ›10

## అంత్యక్రియల పైనా ఆంక్షలు

- వాంకిడి నుంచి దాబా గ్రామం వరకు పోలీసులే
- మృతురాలు శైలజ ఇంటిచుట్టూ ఎటుచూసినా వాళ్లే
- బిడ్డను కళ్లారా చూసుకోలేని స్థితిలో తల్లిదండ్రులు
- కడసారి చూపునకు బంధువులూ రాలేని దుస్థితి ›10
- ఎక్స్‌గ్రేషియాపై స్పష్టమైన హామీ ఇవ్వని ప్రభుత్వం
- ఔట్‌సోర్సింగ్ కొలువు, ఇందిరమ్మ ఇల్లుతోనే సరి!



ఆందోళనకు దిగిన శైలజ బంధువులపై పోలీసుల దౌర్జన్యం

## మరో ఇద్దరు రైతుల ఆత్మహత్య

దిగుబడులు రాకపోవడం.. అప్పులు మీదపడటంతో మనస్తాపం

వరంగల్, మెదక్ జిల్లాల్లో అన్నదాతల బలవన్మరణం ›2

## వారంలో 'డీఎస్సీ -2008' నియామకపత్రాలు

కాంట్రాక్ట్ టీచర్ ఉద్యోగానికి అర్హులు 1,399 ›11

అర్హుల లెక్కతేల్చిన విద్యాశాఖ

# పునరావాసం తర్వాతే ప్రక్షాళన



## మూసీ కూల్చివేతలపై హైకోర్టు మార్గదర్శకాలు

- ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే కూల్చివేతలు
- మూసీ ప్రక్షాళన జరగాల్సిన అవసరముంది
- పట్టా, శిఖం భూముల్లోనివారికి పరిహారమివ్వాలి
- కీలక తీర్పు వెలువరించిన జస్టిస్ భాస్కర్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): మూసీ ప్రక్షాళన చర్యలు తీసుకునే ముందు అధికారులు చట్టాలను అమలుచేసి తీరాలని హైకోర్టు తేల్చి చెప్పింది. ప్రభుత్వం ఇష్టానుసారంగా చేయడానికి వీల్లేదని స్పష్టంచేసింది. మూసీ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించే ముందు సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను అమలుచేసి తీరాలని వెల్లడించింది, ఆ తర్వాతే అనధికారిక ఆక్రమణలు, అక్రమ నిర్మాణదారులను ఖాళీ చేయించడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించింది. మూసీ ఒడ్డున ఉన్న ఇండ్ల కూల్చివేతలను సవాలు చేస్తూ బాధితులు దాఖలు చేసిన 46 పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ఇటీవల తీర్పు వెలువరించారు. మూసీ పునరుద్ధరణ జరగాల్సిన అవసరం ఉన్నదని, అయితే దీన్ని పద్ధతి ప్రకారం చట్ట నిబంధనలకు అనుగుణంగా చేయాలని ప్రభుత్వానికి సూచించారు. మూసీ పునరుద్ధరణ కార్యక్రమం వల్ల ప్రభావితమయ్యే వారి ఆర్థిక, సామాజిక సర్వే నిర్వహించాలని ఆదేశించారు. పునరుద్ధరణ ప్రక్రియ వల్ల ప్రభావితమయ్యే పేదలకు వివిధ ప్రభుత్వ పథకాల కింద సరైన వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ పట్టా, శిఖం భూములు ఉన్నట్టైతే వారికి నోటీసులు జారీచేసి ›2వ పేజీలో


## లగచర్ల ఆగ్రహంలో అర్థముంది!

- క్షేత్రస్థాయి పరిశీలనలో విస్తుగొల్పే విషయాలు వెలుగులోకి
- ప్రాణాలు పోయినా భూములిచ్చేదిలేదని రైతులు చెప్తున్నరు
- వాస్తవాలు సర్కార్‌కు నివేదించాలని కలెక్టర్‌ను ఆదేశించినం
- ఇంకా భయం గుప్పిట్లోనే లగచర్ల.. వణుకుతున్న బాధితులు
- మద్యం మత్తులో పోలీసులు వారిని ఇష్టమొచ్చినట్టు కొట్టారు
- సంబంధంలేని వారిని విడుదల చేయాలని ఎస్పీకి ఆదేశం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నమస్తే తెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

హైదరాబాద్, నవంబర్ 26(నమస్తే తెలంగాణ): 'లగచర్లలో గిరిజనులపై పోలీసులు అర్ధరాత్రి వేళ విచక్షణారహితంగా దాడి చేశారన్నది వాస్తవం. కొంతమంది పోలీసులు మద్యం మత్తులో ఇండ్లలోకి చొరబడి మహిళలని కూడా చూడకుండా ఇష్టమొచ్చినట్టు కొట్టారని అక్కడి గిరిజన రైతులు, మహిళలు మాతో చెప్పారు. బూటు కాళ్లతో చెప్పుకోలేని చోట తన్నారని కూడా మహిళలు విలపించారు' అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. లగచర్లలో భయానక పరిస్థితులు ఉన్నాయని వివరించారు. గిరిజన రైతులు ఎప్పుడేం జరుగుతుందోనని తీవ్ర భయాందోళనలో ›7వ పేజీలో








# కోటా కాటగలుస్తుందా?

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ధారణపై గందరగోళం



- అచేతనంగా డెడికేటెడ్ కమిషన్
- సంబంధం లేకున్నా బీసీ కమిషన్ పర్యటనలు
- హైకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రకటనలు
- కమిషన్ల ప్రమేయం లేకుండా ప్లానింగ్ సర్వే
- ఎవరేం చేస్తున్నారో తెలియని అయోమయం
- డిసెంబర్ 9లోగా నివేదిక ఇవ్వాల్సిందేనని స్పష్టంచేసిన తెలంగాణ హైకోర్టు
- లేదంటే స్థానికంలో బీసీ రిజర్వేషన్లు గల్లంతే!

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోటాను నిర్ధారించాల్సిన బాధ్యత సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ మీద ఉన్నది. కానీ, రాష్ట్రంలో అందుకు విరుద్ధంగా జరుగుతున్నది. ఒకవైపు డెడికేటెడ్ కమిషన్ కాలు బయటపెట్టడం లేదు. మరోవైపు రిజర్వేషన్ల స్థిరీకరణకు ఏమాత్రం సంబంధం లేని బీసీ కమిషన్ జిల్లాలు తిరుగుతూ అభిప్రాయ సేకరణ చేపడుతున్నది. తానే నివేదిక ఇస్తానంటూ ప్రకటనలు చేస్తున్నది. ఇంకోవైపు, ఏ కమిషన్‌తో సంబంధం లేకుండా, పూర్తి స్వతంత్రంగా ప్లానింగ్ విభాగం ఇంటింటి సర్వే చేపడుతున్నది. దీంతో బీసీ రిజర్వేషన్లపై గందరగోళ పరిస్థితి నెలకొన్నది.

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ఉన్నాయి కానీ, బీసీలకు రాజ్యాంగపరమైన, చట్టబద్ధత కలిగిన రిజర్వేషన్లు లేవు. ఇప్పటివరకు ఆర్టికల్స్ 243-డీ(6), 243-టీ(6) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఇష్టానుసారం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. ఈ విధానాన్ని సవాల్ చేస్తూ కర్ణాటకకు చెందిన కే కృష్ణమూర్తి సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సుప్రీంకోర్టు ఐదుగురు ›7వ పేజీలో



• కర్ణాటకలో మరో అవినీతి

## 46 వేల కోట్ల భారీ స్కాం!

- రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనుల్లో అక్రమాలు ›12
- భాగమైన బీబీఎంపీ అధికారులు, ప్రజాప్రతినిధులు
- యాంటీ-కరప్షన్ ఫోరమ్ అధ్యక్షుడు ఎన్నార్ రమేశ్ సంచలన ఆరోపణలు.. ఈడీ అధికారులకు ఫిర్యాదు
- పీఎంఎల్‌ఏ చట్టం కింద కేసు దర్యాప్తునకు డిమాండ్

## మరో వారం బోధన బంద్

- ఇప్పటికే బడులకు దూరంగా 50వేల మంది టీచర్లు
- వారికే కుల గణన సర్వే డాటా ఎంట్రీ బాధ్యతలు
- డిసెంబర్ 4న న్యాస్ సర్వే.. ప్రభావం చూపే అవకాశం
- ఆందోళన వ్యక్తంచేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు ›11